## వ్యాసరచన పోటీల్లో రాష్ట్రస్థాయిలో

# బంగారు పతకం సాధించిన విద్యార్థినికి అభినందనలు

**సోన్, నవంబర్ 21 సూర్య మేజర్ న్యూస్:**



మండలంలోని కడ్తాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని అమృత వర్షిణి వ్యాసరచన పోటీల్లో రాష్ట్రస్థాయిలో బంగారు పతకాన్ని సాధించిందని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్లు తెలిపారు. శ్రీ సత్య సాయి సేవా సంస్థ పుట్టపర్తి వారి ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతితో పాటు, రాష్ట్రస్థాయిలో బంగారు పతకాన్ని సాధించిందని, ఈ పథకాన్ని పుట్టపర్తిలో అమృత వర్షిణికి బంగారు పథకాన్ని అందించారని తెలిపారు. అమృత వర్షిని ని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్లు, గైడ్ టీచర్ శ్రీదేవి, శైలజ, సుధారాణి, గణేష్, కమలాకర్, చంద్రశేఖర్, శ్రీనివాస్, గ్రామస్తులు అభినందనలు తెలిపారు.


ఆదిలాబాద్-మంచిర్యాల



తెలుగు దినపత్రిక

సూర్య

www.suryaa.com

◆ నిర్మల్ ◆ కొమురంభీం ఆసిఫాబాద్

శుక్రవారం 22 నవంబర్ 2024 , పేజీలు 05




## మంచిర్యాలలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటు

# సువర్ణాక్షరాలతో లిఖించదగిన ఘట్టం




2 లో





- ◆ ప్రజా ఆరోగ్యం-ప్రమాణాలతో కూడిన విద్య ప్రభుత్వ బాధ్యత
- ◆ దూర ప్రాంతాలకు వెళ్ళకుండా 90 శాతం వైద్యం ఇదే ప్రాంతంలో ఉచితంగా అందిండానికి
- ◆ సుమారు 54 వేల మంది నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించడం జరుగుతుంది
- ◆ వైద్య సిబ్బంది సంఖ్యను పెంచి ప్రజలకు వైద్య సేవలను సంపూర్ణంగా అందించేందుకు కృషి చేస్తాం
- ◆ రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ

# పత్తా లేని వైద్య సిబ్బంది

- ❖ నిరుపయోగంగా ఉన్న ప్రాథమిక కేంద్రం
- ❖ గ్రామీణ ప్రజలకు మిధ్యగా మారిన వైద్యం
- ❖ ప్రభుత్వం పేదల వైద్యానికి పెద్ద పీఠం
- ❖ సిబ్బంది నిర్లక్ష్యంతో ప్రజలకు ఇక్కట్లు

**నేరడిగొండ, నవంబర్ 21, సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని వడూరు గ్రామంలో ప్రాథమిక ఉప కేంద్రం నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి రోగులకు వైద్య సేవలు చేయాల్సి ఉన్న వైద్య సిబ్బంది లేక వేలవేల పోవుచున్నది మండలంలోనే పెద్ద గ్రామపంచాయతీ అయిన వడూరు గ్రామం. జనాభాలో కూడా అన్ని గ్రామ పంచాయతీల కన్నా పెద్దది ఇంత




జనాభా ఉన్న గ్రామంలో నిత్యం వైద్య సిబ్బంది ఉండాల్సి ఉన్నది కానీ వైద్య సిబ్బంది లేక ఎప్పుడు చూసినా ఆరోగ్య కేంద్రం తాళం వేసి ఉంటుందని పలువురు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ అయిన సొంత ఊరు గ్రామం సొంత గ్రామంలోని ఇలా ఉంటే చుట్టుపక్కల గ్రామాలలో ఉన్న ఆరోగ్య కేంద్రాలలో వైద్య సిబ్బంది ఎలా పనిచేస్తున్నారు అన్నది ప్రజలకు అంతు పట్టడం లేదని అంటున్నారు ఇకనైనా అధికారులు స్పందించి నిత్యం వైద్య సేవలు అందించాలని ప్రజలు కోరుతున్నారు.

# వార్షిక పరీక్షల పై సమీక్షా సమావేశం

**ఆదిలాబాదు,21నవంబర్,సూర్య మేజర్ న్యూస్**

పదవతరగతి, ఇంటర్మీడియెట్ వార్ధిక్ష పరీక్షల పై సన్నాహక తీరుతెన్నుల పై సమీక్షా నిర్వహించి ప్రస్తుతం కొనసాగుతున్న ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి లో ప్రత్యేక తరగతులు నిర్వహించి డిసెంబర్ నాటికి సబ్జెక్టుల వారీగా సిలబస్ పూర్తి చేసి జనవరి నుండి 2025 రివిజన్ చేపట్టాలని సూచించారు.మొదటి సంగ్రహణాత్మక ఫలితాల ఆధారంగా విద్యార్థుల ఏబిసి వర్గీకరణ చేసి సి గ్రేడ్ విద్యార్థులకు ప్రత్యేక భోధన ద్వార వారి ప్రతిభను మెరుగుపరిచి పదవ తరగతిలో పాస్ అయ్యేలా చూడాలని అన్నారు.అనేక కారణాల వలన తరుచూ పిల్లలు గైర్హాజర్ అయి చదువుకు దూరం అవుతున్నారని, పిల్లలందరినీ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులు అడప్షన్ చేసుకొని, వారి ప్రతిభను, హాజరును పెంపొందిస్తే వంద శాతం రిజల్ట్ ను తీసుకు రావచ్చని



అన్నారు.గత సంవత్సరం వార్షిక ఫలితాలలో తక్కువ ఫలితాలు వచ్చిన పాఠశాలల్లో ఎక్కువ దృష్టి సారించింది మెరుగైన ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.ఇంటర్మీడియట్‌లో జనవరి,ఫిబ్రవరిలో ప్రాక్టికల్స్ , వార్షిక పరీక్షలలో మెరుగైన ఫలితాలు సాధించాలని, హాజరు శాతాన్ని పెంచడానికి విద్యార్థులను అడాప్షన్ చేసుకోవాలన్నారు.ప్రణాళిక బద్ధంగా వారికి భోధన చేయాలనీ పూర్తి బాధ్యత ఎంజెపి, మైనారిటీ, సోషల్ వెల్ఫేర్ గురుకుల విద్యార్థుల పై ప్రత్యేక శ్రద్ద వహించి వందశాతం ఫలితాలు సాధించాలని సూచించారు.

# బూత్ స్థాయి నుండి పార్టీనిని బలోపేతం చేయాలి

## - బిజెపి జిల్లా కార్యదర్శి బాలకృష్ణ

**కెరమెరి,సూర్య మేజర్ న్యూస్**

బూత్ స్థాయి నుండి భారతీయ జనతా పార్టీని బలోపేతం చేయాలని బిజెపి జిల్లా కార్యదర్శి కొండూరు బాలకృష్ణ అన్నారు. గురువారం కేరమెరి మండల కేంద్రంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.పార్టీ ప్రాథమిక సభ్యత్వాలు మరియు క్రియాశీల సభ్యత్వాలను చేసి బూత్ స్థాయి నుండి పార్టీని బలోపేతం చేయాలని, పార్టీని సంస్థ గత నిర్మాణం చేయాలని అన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో పార్టీ నుండి పోటీ చేసే అభ్యర్థులను గెలిపించాలని,రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను నెరవేర్చడంలో విఫలమయ్యారని, రైతు సంక్షేమ పథకాలను కూడా



అమలు చేయడంలో విఫలమయ్యారని, మహిళలకు ఇస్తానన్న 2500 వందల రూపాయలను కూడా ఇవ్వలేదని, భారతీయ జనతా పార్టీ కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశంలో సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని, పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని అన్నారు.ఈ సమావేశంలో మండల అధ్యక్షులు వేణుగోపాల్,జిల్లా ఉపాధ్యక్షులు బానోత్ వెంకట్ నాయక్, సీనియర్ నాయకులు రాజు నాయక్,మండల ప్రధాన కార్యదర్శులు రంగు శ్రీకాంత్,సేద్మకి తుకారం,రాథోడ్ ఉత్తం నాయక్, బీజేవైఎం మండల అధ్యక్షులు అలుగొట్టు నవీన్ కుమార్,వినోద్, రాథోడ్ విఠల్ నాయకులు పాల్గొన్నారు.

సూర్య
శుక్రవారం 22 నవంబర్ 2024

# మంచిర్యాలలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటు సువర్ణాక్షరాలతో లిఖించదగిన ఘట్టం

## - రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ

**మంచిర్యాల ప్రతినిధి, 21నవంబర్, సూర్య మేజర్ న్యూస్ :**







ఉత్తర తెలంగాణలోని మంచిర్యాల జిల్లా కేంద్రంలో మంచిర్యాల సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటు చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగిన ఘట్టమని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఐ.బి. చౌరస్తాలో 300 కోట్ల రూపాయల నిధులతో మంజూరైన సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణానికి రాష్ట్ర ఐ.టి., పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాలు, ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్స్ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు, టి.జి.ఎం.ఎస్.ఐ.డి.సి. ఎం.డి. హేమంత్ బొర్కడే, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, రామగుండం కమీషనర్ ఆఫ్ పోలీస్ శ్రీనివాస్, మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ సాగర్ రావు, తెలంగాణ మినిమమ్ వేజెస్ బోర్డ్ చైర్మన్ జనక్ ప్రసాద్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. హరీష్ రాజ్, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ ఎం.డి.సులేమాన్‌లతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి మాట్లాడుతూ ఉత్తర తెలంగాణ ప్రాంతంలో మంచిర్యాల సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందిస్తామని, ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేయడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. ఈ ప్రాంతంలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటు మంచి ఆలోచన అని, పేద కుటుంబాలకు మెరుగైన వైద్య సేవలు, ప్రమాణాలతో కూడిన విద్య అందించడం ప్రభుత్వం బాధ్యతగా తీసుకుంటుందని తెలిపారు. వైద్య సేవల కోసం హైదరాబాద్ వంటి నగరాలకు వెళ్లకుండా 90 శాతం వైద్యం ఇదే ప్రాంతంలో ఉచితంగా అందించి ప్రజలలో భద్రత, నమ్మకం కలిగిస్తామని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో 6 పడకలను 30 పడకలకు అప్ గ్రేడ్ చేయడంతో పాటు మరిన్ని ఉప కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాష్ట్రంలో 7 వేలకు పైగా వైద్య సిబ్బందిని నియమించడం జరిగిందని, సుమారు 54 వేల మంది నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించడం జరిగిందని తెలిపారు. అత్యవసర సేవల సమయంలో వేగవంతమైన వైద్యం అందించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా అంబులెన్స్ సంఖ్య పెంచేందుకు చర్యలు తీసుకుంటామని, గిరిజన ప్రాంతాలలో 2, మండలానికి 1 చొప్పున అందించేందుకు కార్యచరణ రూపొందిస్తామని తెలిపారు. ప్రతి 30-35 కిలోమీటర్లకు ఒక ట్రామా కేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని, రాష్ట్ర వ్యాప్తంగా 74 ట్రామా కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదించడం జరిగిందని తెలిపారు. రోడ్డు ప్రమాదాల కారణంగా ప్రజలు ప్రాణాపాయానికి గురి కాకుండా బ్లాక్ స్పాట్ ప్రాంతాలలో అంబులెన్స్లు అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలోని కిడ్నీ డయాలసిస్ కేంద్రంలో 10 పడకలను 30 పడకలకు పెంచడంతో పాటు డయాబెటిక్ వ్యాధిగ్రస్తుల సంక్షేమంపై ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలో అదనంగా 29 ఉప కేంద్రాల ఏర్పాటుతో పాటు మంచిర్యాల నియోజకవర్గంలోని వెంకట్రావుపేట, చెన్నూర్ నియోజకవర్గంలోని అంగ్రాస్ పల్లి లలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉత్తర తెలంగాణలో 4 క్యాన్సర్ కేంద్రాలు, వస్కులర్ సెంటర్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వైద్య సిబ్బంది సంఖ్యను పెంచి ప్రజలకు వైద్య సేవలను సంపూర్ణంగా అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. మహిళలను విద్యావంతులను చేసి సమాజంలో అభివృద్ధిలోకి తీసుకువచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని, ప్రజలు రాష్ట్ర అభివృద్ధిలో జవాబుదారీగా ఉండాలని, సిద్ధాంత పరంగా సమాజ అభివృద్ధిలో భవిష్యత్తు నిర్ణయాలను జాగ్రత్తగా తీసుకోవాలని తెలిపారు.

రాష్ట్ర ఐ.టి., పరిశ్రమల శాఖ మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం సంవత్సర కాలంలో అనేక రంగాలలో అభివృద్ధి సాధించిందని, ఈ క్రమంలో ఈ నెల 19వ తేదీ నుండి డిసెంబర్ 7వ తేదీ వరకు ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, అధికారులు సమన్వయంతో పని చేస్తున్నారని తెలిపారు. మంచిర్యాలలో ఏర్పాటు చేస్తున్న సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ద్వారా 7 నియోజకవర్గాలు, మహారాష్ట్ర, చత్తీస్ ఘడ్, ఇతర రాష్ట్రాల నుండి వైద్య సేవల నిమిత్తం వచ్చే ప్రజలకు అందుబాటులో అన్ని సేవలను అందించడం జరుగుతుందని, ప్రజలకు భారం కాకుండా ఉచితంగా సేవలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యతని ఇస్తుందని, ప్రజలకు మరింత వేగవంతమైన సేవలు అందించేందుకు వైద్యులు, సిబ్బంది నియామకానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. అకుంఠిత దీక్షతో ఆసుపత్రి నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని, మంచిర్యాలలో వరద ప్రభావిత ప్రాంతాలు ముంపుకు గురికాకుండా 262 కోట్ల రూపాయల వ్యయంతో కరకట్ట నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని, 40 కోట్ల రూపాయలతో ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు అభివృద్ధి చేసి నాణ్యతా ప్రమాణాలతో విద్యను అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి హామీ పథకం క్రింద అంతర్గత రహదారులను నిర్మిస్తూ మండల, జిల్లా కేంద్రాలకు అనుసంధానం చేయడం ద్వారా వేగవంతమైన అభివృద్ధికి బాటలు వేస్తున్నామని తెలిపారు. జిల్లాలో పారిశ్రామిక వాడల అభివృద్ధికి ఇండస్ట్రియల్ ఎస్టేట్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవడంతో పాటు చిన్న, మధ్యతరహా పరిశ్రమల అభివృద్ధిని ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటులో భాగంగా రాష్ట్రంలోని 119 నియోజకవర్గాలలో మొదటిసారిగా మంచిర్యాల నియోజకవర్గంలోని దండేపల్లిలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవడంతో పాటు జిల్లా ప్రజలకు మందులను అందుబాటులో ఉంచేందుకు డ్రగ్ స్టోర్ ఏర్పాటుకు కృషి చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో 6 గ్యారంటీల అమలుకు ఆర్థిక క్రమశిక్షణతో చర్యలు చేపడుతున్నామని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, లబ్ధిదారులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించడం జరుగుతుందని, వసతి గృహ విద్యార్థులకు కాస్మొటిక్, డైట్ చార్జీలు పెంచడం జరిగిందని తెలిపారు. 2 లక్షల రూపాయల రుణమాఫీలో భాగంగా రైతులకు 3 విడతలలో రాష్ట్ర వ్యాప్తంగా 18 వేల కోట్ల రూపాయలు రుణమాఫీ క్రింద అందించడం జరిగిందని తెలిపారు. రైతు సంక్షేమంలో భాగంగా సన్నరకం ధాన్యానికి మద్దతు ధరతో పాటు 500 రూపాయల బోనస్ అందించడం జరుగుతుందని, సింగరేణి సంస్థలో పని చేస్తున్న కార్మికులతో పాటు కాంట్రాక్టు కార్మికులకు బోనస్ అందించామని, 800 మెగావాట్ల సామర్థ్యంతో 3 పవర్ ప్లాంట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రభుత్వం ప్రకటించిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను ఒకటి తర్వాత ఒకటి అమలు చేస్తున్నామని, ఆర్థిక వ్యవస్థను సరిచేసి ప్రతి లబ్ధిదారుడికి సంక్షేమ ఫలాలు అందిస్తామని తెలిపారు.

మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేస్తున్న సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ దాదాపు 15 లక్షల మందికి ఉపయోగపడుతుందని, ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లలేని వారికి ఉచితంగా వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఆసుపత్రి ఏర్పాటు కొరకు ప్రభుత్వం 300 కోట్ల రూపాయలు మంజూరు చేసిందని, 225 పడకలతో మాత శిశు, 425 పడకలతో ప్రభుత్వ ఆసుపత్రి కలిపి నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. నాణ్యమైన విద్య, మెరుగైన వైద్యం కొరకు ఈ ప్రాంతం నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లకుండా స్థానికంగా ఇక్కడే పూర్తి స్థాయిలో అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ద్వారా జిల్లాతో పాటు పక్క రాష్ట్రాల నుండి వచ్చే ప్రజలకు సైతం మెరుగైన వైద్య సేవలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధితశాఖలఅధికారులు,పోలీసు అధికారులు, ప్రజా ప్రతినిధులు,అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రజా పాలన ప్రజా విజయోత్సవ వేడుకలు

**సోన్ నవంబర్ 21 సూర్య మేజర్ న్యూస్:**



రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తవుతున్న సందర్భంగా తెలంగాణ సాంస్కృతిక సారధి ఆధ్వర్యంలో ప్రజా పాలన, ప్రజా విజయోత్సవ వేడుకలను సోన్ మండలం కడ్తాల్ గ్రామంలో గురువారం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను కళాకారులు తమ పాటల ద్వారా ప్రజలకు వివరించారు. డిసెంబర్ 7 వరకు జిల్లాలోని అన్ని గ్రామాలలో ప్రభుత్వ సంక్షేమ పథకాలపై పాటలు కళా ప్రదర్శనల ద్వారా ప్రచారం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి సుమయ తస్కిన్, తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఐటిడిఎలో జరిగే అక్రమ నియామకాలపై చర్యలు తీసుకోవాలి

**ఉట్నూర్ 21నవంబర్ సూర్య మేజర్ న్యూస్**




ఉట్నూర్ మండల కేంద్రంలోని ఐటిడిఏ కార్యాలయంలోని గిరిజన సంక్షేమ శాఖలో జరిగే సిఆర్టి ఉపాధ్యాయుల అక్రమ నియామకాలను వెంటనే ఆపాలని ఏజెన్సీ డీఎస్సీ సాధన కమిటీ సభ్యులు గురువారం ఉట్నూర్ సబ్ కలెక్టర్ యువరాజ్ ను ఉట్నూర్ లోని వారి కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందించారు. ఈసందర్భంగా సంఘం నాయకులు పెందూర్ దీపక్, జాదవ్ సోమేశ్ మాట్లాడుతూ.. ఐటీడీఏలో 2022-23 సంవత్సరంలో సీఆర్టీల ఉపాధ్యాయ భారతి కోసం ఇచ్చిన నోటిఫికేషన్ తో ఇప్పుడు కొందరు అధికారులు అక్రమాలకు పాలపడి అక్రమంగా ఉపాధ్యాయ పోస్టులను భారతి చేస్తున్నారన్నారు. కవునా అలాంటి అధికారులపై చర్యలు తీసుకోని అక్రమ మార్గంలో కాంట్రాక్టు ఉపాధ్యాయులుగా ఉద్యోగం పొందిన వారిని తొలిగించి ఆదివాసీ గిరిజన యువకులకు న్యాయం చేయాలని కోరారు.

## మండల స్థాయిలో చెకుముకి టాలెంట్ టెస్ట్

**శ్రీరాంపూర్, నవంబర్ 21, సూర్య మేజర్ న్యూస్:**

జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో అక్సుర్డ్ క్రియేటివిటీ హైస్కూల్లో 8, 9, 10వ తరగతి విద్యార్థులకు గురువారం మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ ఎగ్జామ్ నిర్వహించినారు. నస్పూర్ మండలంలో తెలుగు, ఇంగ్లీష్ మీడియం, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, మొత్తం కలిపి 13 స్కూల్ విద్యార్థులు హాజరయ్యారు. ఇందులో ఆక్సుర్డ్ క్రియేటివిటీ హై స్కూల్, తీగల పహాడ్ జెడ్ పి



హెచ్ స్ హై స్కూల్, తెలుగు, ఇంగ్లీష్ మీడియం విద్యార్థులు జిల్లా స్థాయికి ఎన్నికయ్యారు. వీరు ఈనెల 28వ తేదీన జిల్లా స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ ఎగ్జామ్ కు హాజరు అవుతారని జె వి వి జిల్లా గౌరవ అధ్యక్షులు బత్తిని దేవన్న అన్నారు. ఈ కార్యక్రమానికి నస్పూర్ మండల ఎంఈఓ దామోదర్, ఆక్సుర్డ్ క్రియేటివిటీ హై స్కూల్ హెచ్ జస్టిన్ , నస్పూర్ ట్రస్మా అధ్యక్ష కార్యదర్శులు మైదం రామకృష్ణ, సత్యనారాయణ , తదితరులు పాల్గొన్నారు.

### చిన్నతనం నుండే సైన్స్ పట్ల శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలని

బోథ్, నవంబర్ 21,సూర్య మేజర్ న్యూస్

జన విజ్ఞాన వేదిక, ఆదిలాబాద్ ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహణజన విజ్ఞాన వేదిక, ఆదిలాబాద్ ఆధ్వర్యంలో ఈరోజు మండల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు–2024 పోటీ పరీక్షను స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల,బోథ్ నందు జన విజ్ఞానిక వేదిక జిల్లా నిర్వాహకులు బైరి సతీష్ కుమార్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరేష్ సార్ హాజరు కావడం జరిగింది.ఇది వరకే పాఠశాల స్థాయిలో చెకుముకి సైన్స్ పరీక్షల్లో ప్రథమ స్థానం పొందిన మండలంలోని అన్ని యాజమాన్యాల ప్రభుత్వ ఉన్నత, జిల్లా పరిషత్, గురుకులాలు, మోడల్ స్కూల్, కేజీబీవీ, ఆశ్రమ ఉన్నత పాఠశాలలో చదివే 8,9,10 పదవ తరగతి విద్యార్థులు ఈ పరీక్షను రాయడం జరిగింది. ఈసందర్భంగా నరేష్ మాట్లాడుతూ. చిన్నతనం నుండే సైన్స్ పట్ల శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలని, మూఢనమ్మకాలను నమ్మవద్దని, వైజ్ఞానిక దృక్పథాన్ని అలవర్చుకోవాలని తెలిపారు.పరీక్ష నిర్వాహకులు బైరి సతీష్ కుమార్ మాట్లాడుతూ.. పిల్లల్లో చిన్నతనం నుంచే సైన్స్ పట్ల శాస్త్రీయ దృక్పథాన్ని అలవరించేందుకు,సైన్స్ పట్ల అవగాహన పెంపొందించడానికి జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ప్రతీ సంవత్సరం మండల,జిల్లా, రాష్ట్రస్థాయిలో చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ ను నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను, బహుమతులను అందజేయడం జరుగుతుందని అన్నారు.తర్వాత జన విజ్ఞాన వేదిక, చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ పరీక్ష పత్రాలను మరియు పోస్టర్లను ఆవిష్కరించడం జరిగింది. పరీక్ష రాసిన ప్రతి విద్యార్థికి ప్రశంసా పత్రాలను అందజేయడం జరిగింది.మండల స్థాయి నుండి జిల్లా స్థాయికి ఎంపికైన పాఠశాల వివరాలను చెకుముకి సైన్స్ పరీక్ష నిర్వాహకులు బైరి సతీష్ కుమార్ తెలుపడం జరిగింది.ప్రభుత్వ పాఠశాలలు విభాగంలో (టీ /ఎం ) – జడ్పీస్స్ ఎస్ కనుగుట్ట విద్యార్థులు శివవరప్రసాద్ 10వ ,అంజిత్ 9వ , వివేక్ 8వ ప్రభుత్వ పాఠశాలలు విభాగంలో(ఇ /ఎం) –జడ్పీస్స్ఎస్ సొనాల విద్యార్థులు సాజియా 9వ, షాలిని 10వ గురుకులాలు,కేజీబీవీ, మోడల్ స్కూల్, ఆశ్రమ పాఠశాలలు విభాగంలో – టీజీస్వర్స్ జేసీ (జి),బోథ్విద్యార్థులు చంచల్ 10వ సాయిచందన 9వ వర్షిణి 8వ తరగతి విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపిక కావడం జరిగింది.జిల్లా స్థాయికి ఎంపిక కాబడిన విద్యార్థులకు ఈ నెల 28వ తేదీన ఉదయం 10.30 లకు ప్రభుత్వ డైట్ కళాశాల, ఆదిలాబాద్ నందు జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించబడునని పరీక్ష నిర్వాహకులు తెలిపారు.



వర్గీకరణకు వ్యతిరేకంగా

## హైదరాబాద్‌లో మాలల సింహగర్జన సభ

**బెల్లంపల్లి, నవంబర్ 21, సూర్య మేజర్ న్యూస్:**

వర్గీకరణ కు వ్యతిరేకంగా డిసెంబర్ 1వ తేదీన హైదారాబాద్ పెరేడ్ మైదానంలో జరిగే మాలల సింహగర్జన సభకు మాలలు వేలాదిగా తరలి రావాలని మాల మహానాడు జాతీయ ప్రధాన కార్యదర్శి కాసర్ల యాదగిరి పిలుపునిచ్చారు. గురువారం బెల్లంపల్లి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన




మాట్లాడారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి ,మంచిర్యాల జిల్లా నుంచి మాలలలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఈ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి, చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి లు హాజరవుతారని తెలిపారు. ఈ సమావేశంలో తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర నాయకులు బద్దం వాసు రాం,జిల్లా నాయకులు ఎర్రల నర్సింగ్ ,రామిళ్ళ ప్రదీప్, జంజిరాల మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

### వడ్ల కొనుగోలు పారదర్శకంగా జరపాలి - ఎమ్మార్వో రాజ మనోహర్ రెడ్డి

**జన్నారం, నవంబర్ 21, సూర్య మేజర్ న్యూస్ :**

వడ్ల కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా ఎలాంటి ఫిర్యాదు లేకుండా నిర్వహించాలని ఎమ్మార్వో రాజ మనోహర్ రెడ్డి అన్నారు. గురువారం జన్నారం మండల కేంద్రంలో గల ఎంపీపీ సమావేశ మందిరంలో జరిగిన సెంటర్లో ఇన్చార్జి లకు ఏర్పాటుచేసిన వడ్ల



కొనుగోలు కేంద్రాలపై జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వడ్ల తూకంలో ఎలాంటి అనుమానాలు లేకుండా తూకం చేసి రైతులకు అండగా నిలవాలన్నారు. ఎలాంటి ఫిర్యాదులు వచ్చిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో వ్యవసాయ అధికారి సంగీత, ఏపీఎం బుచ్చన్న, సెంటర్ ఇన్చార్జీలు పాల్గొన్నారు.

## అమరన్ సినిమా ఉచిత ప్రదర్శన

**జన్నారం, నవంబర్ 21, సూర్య మేజర్ న్యూస్ :**

జన్నారం మండల కేంద్రంలో గల రాఘవేంద్ర థియేటర్లో స్థానిక బిజెపి ఆధ్వర్యంలో గురువారం అమరన్ సినిమాను ఉచితంగా ప్రదర్శించారు. సినిమాను వీక్షించడానికి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు తరలివచ్చారు. ఉచిత ప్రదర్శన చేయించిన బిజెపి మండల అధ్యక్షులు గుండవరపు మధుసూదన్ రావు, జిల్లా కార్యదర్శి కొంచెం శంకరయ్యలను ప్రజలు అభినందించారు.



## హామీలు అమలు చేయమంటే అక్రమ అరెస్టులు

### - దుంపల రంజిత్ సిఐటియు జిల్లా కార్యదర్శిని అరెస్టు చేసిన పోలీసులు - ప్రజాపాలనలో సమస్యలకు పరిష్కారం ఏది- అక్రమ అరెస్టులను ఖండించిన - సీఐటీయు

**లక్షెట్టిపేట,నవంబర్.21,సూర్య మేజర్ న్యూస్**

కేంద్రంలోని మాత శిశు ఆసుపత్రి భవనానికి శంకుస్థాపనకు రాష్ట్ర మంత్రులు వస్తున్న నేపథ్యంలో దుంపల రంజిత్ కుమార్ సిఐటియు జిల్లా కార్యదర్శిని లక్షెట్టిపేట పోలీసుల ముందస్తుగా అరెస్టు చేయడం




జరిగింది. ఈ అక్రమ అరెస్టులను సిఐటియు మంచిర్యాల జిల్లా కమిటీగా ఖండిస్తున్నాం. ఈ సందర్భంగా దుంపల రంజిత్ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదు. స్కీం వర్కర్లలైన ఆశా,అంగన్వాడీ,మధ్యాహ్నం భోజనం కార్మికులు అసంఘటితరంగా కార్మికులు, గ్రామ పంచాయతీ, మున్సిపల్, ఐకెపి వివోఏ, పశుమిత్ర, స్కూల్ స్విపర్స్, వివిధ శాఖలల్లో పని చేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగ,కార్మికులు నిత్యం శ్రమదోపిడి గురవుతున్నారు.కనీస వేతనం, ఉద్యోగ భద్రత,పెన్షన్ ప్రమాద భీమా తదితర సమస్యలు పరిష్కరించాలని ఇప్పటికే పలు మార్లు రాష్ట్ర మంత్రులకు,రాష్ట్ర ప్రభుత్వానికి వినతిపత్రాలు ఇచ్చిన ఎక్కడి గొంగడి అక్కడే అనే చందంగా ప్రభుత్వ విధానాలు ఉన్నాయి. ప్రధానంగా శ్రావణపల్లి బొగ్గు బ్లాక్‌ను సింగరేణికే కేటాయించాలి. ఆయా హాస్టల్ వర్కర్లకు, ఏఎన్ఎంలకు పెండింగ్లో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలని,ప్రభుత్వ ఇచ్చిన హామీ ప్రకారం ఆరు గ్యారెంటీలు అమలు చేయాలని,ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలని,కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని,కార్మికులందరికి ప్రతి నెల నెల వేతనాలు చెల్లించాలని సీఐటీయు కార్మిక సంఘంగా ప్రభుత్వాన్ని కోరుతున్నాం అని అన్నారు.

### జిల్లా కేంద్రంలో జరగనున్న సైన్స్ , ఇన్స్పైర్ ఎగ్జిబిషన్ వేదికను పరిశీలించిన నిర్మల్ జిల్లా నూతన విద్యాధికారి

**నిర్మల్ నవంబర్ 21, సూర్య మేజర్ న్యూస్**

డిసెంబర్ మొదటి వారంలో జరగనున్న జిల్లా సైన్స్ మరియు ఇన్స్పైర్ ఎగ్జిబిషన్ కొరకు ఏర్పాటు చేసిన వేదికను గురువారం పరిశీలించిన నిర్మల్ జిల్లా నూతన విద్యాధికారి పి . రామారావు మరియు ఏసీజీఈ పద్మ ,కేజీబీవీ సమన్వయకర్త సలోమి కరుణ,






సెక్టోరల్ అధికారులు రాజేశ్వర్ లింబాద్రి, జిల్లా సైన్స్ అధికారి వినోద్ కుమార్‌లు.అనంతరం అడిషనల్ కలెక్టర్ ఫైజాన్‌ని మర్యాద పూర్వకంగా కలిసి, నాస్ పరీక్ష గురించి చర్చించిన జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు.

## మా నిర్మాణ ఇంటిని కూల్చేసి నష్టం చేశారు

**బెల్లంపల్లి, నవంబర్ 21, సూర్య మేజర్ న్యూస్:** మా తల్లిదండ్రుల ఆస్తి ఐన ఇంటి స్థలంలో నిర్మిస్తున్న ఇంటి నిర్మాణాన్ని మున్సిపాలిటీ, రెవెన్యూ అధికారులు కూల్చి వేసి నష్టం చేశారని బాధితులు పేర్కొన్నారు. ఈ మేరకు బెల్లంపల్లి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రడగంబాల బస్తికి చెందిన ఎండి ఖాజపాషా,సల్మా జబీన్ మాట్లాడారు. మున్సిపల్,రెవెన్యూ అధికారులు మాకు ఎలాంటి సమాచారం లేకుండా ఇంటి




నిర్మాణాన్ని కూల్చి ఐదు లక్షల రూపాయలు నష్టం చేశారని వారు ఆరోపించారు. తమకు 5 లక్షల రూపాయలు పరిహారంతో పాటు తమ ఇంటి నిర్మాణ అనుమతి ఇవ్వాలని వారు కోరారు.

### కుల సంఘాల సభ్యులు
## కలిసికట్టుగా ఉండాలి

**ముధోల్,21నవంబర్, సూర్య, మేజర్ న్యూస్** కుల సంఘాల సభ్యులు కలిసికట్టుగా ఉండాలని ముధోల్



ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు.గురువా రం మండల కేంద్రమైన ముధోల్ లోని ముదిరాజ్ సంఘ సభ్యులు నూత నంగా నిర్మించిన భవనాన్ని ఆయన చేతుల మీదగా ప్రారంభించారు ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావే శంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ .. ము దిరాజ్ సంఘాల అభివృద్ధికి తన వం తుగా ఎల్లవేళలా కృషి చేస్తానన్నా రు. అనంతరం ఎమ్మెల్యేను ముదిరాజ్ సంఘ సభ్యులు ఘనంగా శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు కోరిపో తన్న, నాయకులు ధర్మపురి శ్రీనివాస్, సపటోల పోతన్న,మోహన్ యాదవ్, బాలు, గడ్డం అనిల్,ముది రాజ్ కుల సంఘ సభ్యులు తదితరులు న్నారు.

### పదోన్నతి పై వచ్చిన
## అధికారికి సన్మానం

**శ్రీరాంపూర్, నవంబర్ 21, సూర్య మేజర్ న్యూస్:** జనరల్ మేనేజర్ ఎస్టేట్గా పదవి బాధ్యతలు తీసుకొని మొదటిసారిగా శ్రీరాంపూర్ ఏరియాకు వచ్చిన రాధాకృష్ణనీ జనరల్ మేనేజర్ కార్యాలయంలో గురువారం జనరల్ మేనేజర్ టి శ్రీనివాస్ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం ఎన్ సత్యనారాయణ, అధికారుల సంఘం శ్రీరాంపూర్ ఏరియా అధ్యక్షులు కే వెంకటేశ్వర్ రెడ్డి, ఏజి ఎం ఫైనాన్స్ మురళీధర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



### సాయా కొనుగోలు కేంద్రాన్ని
## ప్రారంభించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్
### - సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

**సిరికొండ ,నవంబర్ 21, సూర్య మేజర్ న్యూస్** సిరికొండ మండల కేంద్రంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గురువారం పర్యటించారు ఈ సందర్భంగా నాఫెడ్ వారిచే తెలంగాణ రాష్ట్ర మార్కుఫెడ్ వారి ఆధ్వర్యంలో సాయా కొనుగోలు కేంద్రాన్ని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యి



ప్రారంభించారు.అనంతరం మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన 7 లబ్ధిదారులకు రూ. 1,26,500/- విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారుమండల కేంద్రంలో ముదిరాజ్ సంఘం జెండను ఆవిష్కరించారు ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘ సభ్యులు ఎమ్మెల్యే శాలువతో సన్మానించారు.అనంతరం గ్రామానికి చెందిన గాయక్వాడ్ బాలాజీ ఇటీవల స్వర్గస్తులైన విషయం, సూర వెంకటస్వామి స్వర్గస్తులైన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు ఈ



కార్యక్రమంలో వ్యవసాయం అధికారి కైలాష్, చైర్మన్ గోరబడ్ ప్రకాష్, మండల నాయకులు పెంటన్న, ఏక్బాల్, చందు, రోహిదాస్, సూర్యకాంత్, మాజీ ఎంపిటిసి సూర్యకాంతం, కృష్ణ రెడ్డి, మల్లేష్, రాజన్న, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### మాల ఉద్యోగుల జేఏసీ జిల్లా కన్వీనర్గా
## తొగరు సుధాకర్ ఏకగ్రీవ ఎన్నిక

**బెల్లంపల్లి, నవంబర్ 21, సూర్య మేజర్ న్యూస్:** మంచిరాల జిల్లా కేంద్రంలో మాల సంఘాల ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు మంచిర్యాల జిల్లాలోని మాలలందర్నీ ఏకం చేసి డిసెంబర్ 1న మాలల సింహగర్జనను విజయవంతం చేయడానికి మాల సంఘాల జేఏసీ నూతన కమిటీని అందరి సమక్షంలో ఎన్నుకోవడం జరిగింది. జిల్లా కన్వీనర్గా తొగరు సుధాకర్, జిల్లా కో కన్వీనర్లుగా జూపాక సుధీర్, దాసరి వెంకటరమణ, గజెల్లి లక్ష్మణ్, కుంభాల రాజేష్, ఆసాది పురుషోత్తం, పొట్ట సుధాకర్, ముత్త మాల పుల్లయ్య, డాక్టర్ లేగల శ్రీనివాస్, గరిసె రామస్వామి, భూపెల్లి మల్లన్న, కాసర్ల యాదగిరి, ఎర్రోళ్ల నరేష్, కూన రవికుమార్, కాందారి కిరణ్, బొజ్జ శరత్, గజెల్లి రాజమల్లు, పలిగిరి కనకరాజు, దేవరపల్లి మధు, మండల రవికుమార్, గోశిక మనోజ్ లను ఎన్నుకోవడం జరిగింది. ఈ కమిటీ డిసెంబరు 1వ తేదీన హైదరాబాద్ పెరేడ్ మైదానంలో జరిగే మాలల సింహగర్జన కు మాలలందర్నీ ఏకం చేసి సభ విజయవంతం కోసం పనిచేస్తుందని జిల్లా కన్వీనర్ తొగరు సుధాకర్ తెలియజేశారు.



### మాలల సింహ గర్జనను
## విజయవంతం చేయండి
### - ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి పిలుపు

**బెల్లంపల్లి, నవంబర్ 21, సూర్య మేజర్ న్యూస్:** మంచిర్యాల జిల్లాలో సిసిసి గెస్ట్ హౌస్లో డిసెంబర్ 1వ తారీఖున హైదరాబాద్ ఫేరేడ్ మైదానంలో జరిగే మాలల సింహగర్జన చలో హైదరాబాద్ వాల్ పోస్టర్లను మంచిర్యాల



జిల్లాలోని మాల మహానాడు ముఖ్య నాయకులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జనాభా లెక్కల ప్రకారం అత్యధికంగా 30 లక్షల జనాభా మాలలు ఉన్నారని, రాష్ట్రంలో రెండవ స్థానంలో ఉన్న మాలలను రాజకీయ పార్టీలు గుర్తించడం లేదని, రాష్ట్రంలో అతిపెద్ద జనాభా కలిగి ఉన్నది మాలలే అని మాలల ఆత్మగౌరవం కోసం హక్కుల కోసం లక్షలాది మందితో సభ ఏర్పాటు చేస్తున్నామని రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాలో సభలు ఏర్పాటు చేసిన సందర్భంగా మాలలు భారీగా స్పందించి స్వచ్ఛందంగా తరలివచ్చి వాళ్ళ సత్తాను చాటాలని అదేవిధంగా డిసెంబర్ 1న జరిగే మాలల సింహ గర్జన చలో హైదరాబాద్లో స్వచ్ఛందంగా చిన్న పెద్ద అనే తేడా లేకుండా లక్షలదిగా తరలివచ్చి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా మహానాడు నాయకులు తొగరి సుధాకర్,జూపాక సుధీర్, కూన రవి కుమార్,కుంభాల రాజేష్, గజెల్లి లక్ష్మణ్,భుపెల్లి మల్లన్న, మండల రవి కుమార్,కాపురపు నవీన్,బొజ్జ శరత్,ఆసాది మధు,తొగరి సత్యనారాయణ,సోత్కు శ్రీనివాస్,పుల్లయ్య, మనోజ్, పట్టి నవీన్,చక్రదర్,మద్దెల గోపి తదితరులు పాల్గొన్నారు.

### ప్రవీణ్ కుటుంబాన్ని పరామర్శించిన
### సామాజిక కార్యకర్త ముడుపు మౌనిష్ రెడ్డి

**ఆదిలాబాదు,21నవంబర్,సూర్య మేజర్ న్యూస్** ఇటీవల భీంసరి గ్రామానికి చెందిన ముస్కు ప్రవీణ్ కిడ్నీలు



ఫెయిల్ అయి చనిపోవడంతో ప్రవీణ్ కుటుంబాన్ని సామాజిక కార్యకర్త ముడుపు మౌనిష్ రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం చేయడం జరిగింది. వారితో పాటు భీంసరి ఎంపీటీసీ బిక్కి గంగాధర్ , కుమ్మరి రాజు, అంబదాస్ ,హన్మాండ్లు , దేవేందర్ , నర్సింగ్ , సత్యనారాయణ, తదితరులు ఉన్నారు.

### కుటుంబసభ్యులకు పరామర్శించిన
### బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్

**సిరికొండ నవంబర్ 21 సూర్య మేజర్ న్యూస్,** సిరికొండ మండలంలోని పొన్న గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఇంగోలే భీంరావ్ పాటిల్ గతం నెల రోజుల కింద ఇటీవల స్వర్గస్తులైన విషయం తెలుసుకున్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గురువారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, పెంటన్న, ఏక్బాల్, చందు,రోహిదాస్, సూర్యకాంత్, మాజీ ఎంపిటిసి సూర్యకాంతం, కృష్ణ రెడ్డి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు తదితరులు ఉన్నారు.



సూర్య



### రక్తదానానికి ముందుకు వస్తున్న

## ఐక్యత సేవ బృందం సభ్యులు

**భైంసా టౌన్,నవంబర్ 21,సూర్య మేజర్ న్యూస్**

భైంసా పట్టణంలోని వెంకటేశ్వర హాస్పిటల్‌లో గణపతి అనే పేషంట్‌కు ఓ పాజిటివ్ రక్తం అవసరం అయ్యింది. వెంటనే ఆసుపత్రి సిబ్బంది విషయాన్ని ఐక్యత సేవ బృందం సభ్యులకు




విషయాన్ని తెలియపరచగానే, స్పందించిన భైంసా పట్టణంలోని కిసాన్ గల్లీకి చెందిన భూ కిరణ్ రక్తనిధి కేంద్రానికి వచ్చి తన రక్తాన్ని ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ఐక్యత సేవా బృందం సభ్యులు మాట్లాడుతూ మానవతా దృక్పథంతో అత్యవసర సమయంలో రక్తదానం చేసిన భూ కిరణ్ ను అభినందించారు.

### మట్టి పాత్రలతో...మంచి ఆరోగ్యం



**నిర్మల్,నవంబర్ 21,సూర్య మేజర్ న్యూస్**

పూర్వకాలంలో ఆహారం వండడానికి మట్టి పాత్రలను ఉపయోగించేవారు.మారుతున్న కాలానికి అనుగుణంగా అల్యూమినియం,స్టీల్ పాత్రలు వాడుకలోకి వచ్చి అనారోగ్యాల పాలు చేస్తుంది.ఈ సందర్భంగా నిర్మల్ జిల్లా కేంద్రంలోని ద్యాగవాడ గల్లీకి చెందిన పోతుగంటి మహేష్ మాట్లాడుతూ మట్టి పాత్రలతోనే మంచి ఆరోగ్యము ఉందని ప్రస్తుతం పట్టణవాసులు మట్టి పాత్రల కొనుగోలుకు ఎక్కువ మక్కువ చూపిస్తున్నారని తెలిపారు.

### మహా చండీయాగంలో ఆదిలాబాద్ ఎమ్మెల్యే

**నిర్మల్ నవంబర్ 21, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ లో జరుగుతున్న మహా చండీయాగంలో గురువారం ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్, నిర్మల్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు అంజు కుమార్ రెడ్డి పాల్గొన్నారు. యాగం ప్రత్యేకతకు ఆకర్షితులై స్వామి వారిని ఆదిలాబాద్ జిల్లాలో చేయాలని ఆహ్వానించగా దానికి వారు స్పందించి రావడానికి సుముఖంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకుడు అయ్యన్న గారి భూమయ్య, సామ రాజేశ్వర్ రెడ్డి, రాజు పాల్గొన్నారు.

### జిల్లాస్థాయి చెకుముకి పోటీలకు ఎంపికైన విద్యార్థులు

**భైంసా రూరల్,నవంబర్ 21,సూర్య మేజర్ న్యూస్**

మండల స్థాయి చెకుముకి పోటీలలో సత్తా చాటి పలు పాఠశాలల విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. ఇందులో భాగంగా మాటేగాం జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల విద్యార్థులు జి.రుచిత(8వ తరగతి),ముస్కాన్ (9వ తరగతి),ఎం.శ్రీజ(10వ తరగతి),కామోల్ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల విద్యార్థులు డబ్ల్యూ.నికిత(8వ తరగతి),డబ్ల్యు.నంద కుమార్(9వ తరగతి),పి.శిరీష(10వ తరగతి),కేజీబివి భైంసా పాఠశాల విద్యార్థులు అనసూయ(8వ తరగతి),మాధవి(9వ తరగతి),విజయ లక్ష్మి(10వ తరగతి),వాసవి హైస్కూల్ విద్యార్థులు మహేందర్(8వ తరగతి),పార్థసారథి(9వ తరగతి),అభినవ్ చారి(10వ తరగతి) విద్యార్థులు మండల స్థాయిలో ప్రతిభ చాటి జిల్లా స్థాయికి ఎంపికయ్యారు.ఈ సందర్భంగా వీరిని మండల విద్యాధికారి సుభాష్ అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు,విద్యార్థులు ఉన్నారు.



### మండల స్థాయిలో

## చెకుముకి విజ్ఞాన పరీక్ష నిర్వహణ

**ముదోల్,నవంబర్ 21,సూర్య మేజర్ న్యూస్**

ముధోల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం మండల స్థాయి చెకుముకి విజ్ఞాన పరీక్ష నిర్వహించారు.విజ్ఞాన పరీక్షను మండల అభివృద్ధి అధికారి శివకుమార్ ప్రారంభించారు. మండల స్థాయి చెకుముకి విజ్ఞాన



పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఈ నెల 28న జిల్లా పోటీలలో పాల్గొంటారని పేర్కొన్నారు.అనంతరం మండల స్థాయి చెకుముకి విజ్ఞాన పరీక్షలు గెలుపొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లను అందించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

### శిశు మందిర్ విద్యార్థుల క్షేత్ర పర్యటన

**ముధోల్,నవంబర్ 21,సూర్య మేజర్ న్యూస్**

ముధోల్ మండల కేంద్రములోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ కు చెందిన 6వ తరగతి విద్యార్థులు సాంఘిక శాస్త్రం పాఠ్యాంశంలో భాగంగా వారసంతకు వెళ్లి అనేక విషయాలు పరిశీలించి వ్యాపారస్తులకు వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంలో




విద్యార్థులతో పాటు విషయాచార్యులు శ్రీనివాస్ ఉన్నారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానాచార్యులు సారథి రాజు మాట్లాడుతూ విద్యార్థులు క్షేత్ర పర్యటనల ద్వారా అధికంగా నేర్చుకునే అవకాశం ఉంటుందని అంతేకాక అది ఎక్కువ కాలం గుర్తుంటుందని అందుకే చదువులో భాగంగా క్షేత్ర పర్యటనకు ప్రాధాన్యత ఇవ్వడం జరిగుతుందని తెలియజేశారు.

### సమాజ సేవకుడికి ఘనంగా సన్మానం

**భైంసా టౌన్,నవంబర్ 21,సూర్య మేజర్ న్యూస్**

సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఉత్తర తెలంగాణ రాష్ట్ర ఇన్చార్జి చైర్మన్ డాక్టర్ సాప పండరి అలుపెరుగని



పోరాటం చేస్తూ,అన్యాయాలను ఎదిరిస్తూ,విద్యార్థులకు ఓటు హక్కు,మద్యపానం నిర్మూలన గురించి విద్యార్థులలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నందుకు గాను ఆనందిత ఫౌండేషన్ చైర్మన్ వాడేకర్ లక్ష్మణ్ తన స్వగృహంలో శాలువా,మెమొంటోతో ఘనంగా సన్మానించడం జరిగింది.

### ఇంటర్నల్ ఉద్యోగులకు పరీక్షలు

**శ్రీరాంపూర్, నవంబర్ 21, సూర్య మేజర్ న్యూస్:**

శ్రీరాంపూర్ ఏరియాలోని ఇంటర్నల్ అభ్యర్థులకు టెండల్, టెండల్ సూపర్వైజర్ రోప్ స్ప్లైసర్, ఆఫీస్ టెండర్, ఖాళీల భర్తీకి గురువారం పరీక్షలు నిర్వహించినారు. ఈ పరీక్షలకు 11 మంది ఇంటర్నల్ ఉద్యోగులు హాజరయ్యారు. ఈ పరీక్షలు ఎస్ఓటు జిఎం ఎన్ సత్యనారాయణ, ఏరియా ఇంజనీర్ చంద్రశేఖర్ రెడ్డి, డీజీఎం పర్సనల్ అరవింద్ రావు, పలువురు అధికారుల సమక్షంలో జరిగినాయి.

### కుమారి గ్రామంలో

## ముదిరాజ్ మహాసభ దశాబ్ది వేడుకలు

**నేరడిగొండ నవంబర్21 సూర్య మేజర్ న్యూస్:**

ప్రపంచ మత్స్యకార దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం రోజున తెలంగాణ ముదిరాజ్ మహాసభ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు మండలంలోని కుమారి గ్రామంలో ముదిరాజ్ సంఘం నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా



వారు మాట్లాడుతూ ప్రపంచ మత్స్యకారుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తు రాష్ట్రంలోని మత్స్యకారుల సాధికారత కోసం మొట్టమొదటి సారిగా ముదిరాజులే మత్స్యకారులు అనే నినాదంతో ప్రపంచ మత్స్యకారుల ఆవిర్భావ దినోత్సవాన్ని 2014 నవంబర్21న తెలంగాణ ముదిరాజ్ మహాసభను నిర్వహించారు.అప్పటి నుండి నేటి వరకు ప్రభుత్వాన్ని మెప్పించి ఒప్పించి ప్రభుత్వం మత్స్యకారుల జీవితాల్లో గణనీయంగా మార్పులు తీసుకొచ్చిన సంఘమే తెలంగాణ ముదిరాజ్ సంఘమేనన్నారు.ప్రభుత్వం ముదిరాజులకు ఇచ్చిన అభయహస్తం హామీలను అమలు చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ముదిరాజ్ గ్రామ సంఘం నాయకులు పీఏసీఎస్ చైర్మన్ మందుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు అన్నదానం

**భైంసా టౌన్,నవంబర్ 21,సూర్య మేజర్ న్యూస్**

జాతీయ మత్స్యకార దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం గడ్డన్న వాగు ప్రాజెక్ట్ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో భైంసా ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలోని రోగులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.అలాగే పట్టణంలోని ఆయా కూడలిలో ఉన్న యాచకులు,నిరుపేదలకు సైతం అన్నదాన



కార్యక్రమాన్ని చేపట్టారు.రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారులను అన్ని విధాల ఆదుకోవాలని ఈ సందర్భంగా నాయకులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు పందిరి దత్తు, నాయకులు దొంతుల వారి పవన్,ఉషల్ వార్ బ్రహ్మాజీ, ఆశమొల్ల మోహన్,దిగంబర్ తదితరులు పాల్గొన్నారు.

### బాసర సరస్వతి దేవిని దర్శించుకున్న

## ఇంపాక్ట్ ఫౌండర్ గంప నాగేశ్వరరావు

**బాసర,నవంబర్ 21,సూర్య మేజర్ న్యూస్**

బాసరలోని శ్రీ జ్ఞాన సరస్వతి దేవిని ఇంపాక్ట్ ఫౌండేషన్ చైర్మన్ గంప నాగేశ్వరరావు తన మనమరాలు జస్విక అక్షరాభ్యాసం సందర్భంగా దర్శించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఇంపాక్ట్ నిర్మల్ జిల్లా అధ్యక్షులు వాడేకర్ లక్ష్మణ్ అక్షరాభ్యాస కార్యక్రమాన్ని దగ్గరుండి పూర్తి చేశారు.అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలను స్వీకరించారు.ఈ కార్యక్రమంలో బాబురావు,గౌతమ్,సాయినాథ్, హేమలత,అనిల్,సచిన్,విట్టల్ తదితరులు పాల్గొన్నారు.

